తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 246/R & T/Rect.2/2016 తేదీ : 16.02.2017

# పత్రికా ప్రకటన

యస్.సి.టి.పి.సి (కమ్యునికేషన్స్) (పురుషులు & స్త్రీలు) 494 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 246/R & T/Rect.2/2016 తేదీ 27.08.2016న జారీ చేయడం జరిగింది. ఫైనల్ రాతపరీక్ష 29.01.2017వ తేదీన జరిగింది. ఈ రాత పరీక్ష మూడు కేంద్రాలలో అంటే, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు పట్టణాలలో జరిగింది. ఈ ఫైనల్ రాతపరీక్ష ఫలితాలు 09.02.2017వ తేదీన ప్రకటించడం జరిగింది. వెరిఫికేషను కోసం ధరఖాస్తు చేసుకునే అవకాశం అభ్యర్థులకు ఇవ్వడం జరిగింది. మొత్తం 70 మంది అభ్యర్థులు వెరిఫికేషను కోసం ధరఖాస్తు చేశారు. అభ్యర్థులకు వెరిఫికేషన్ ఫలితాలను యస్సెమ్మెస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తాము.

2. చివరకు 17,524 మంది అభ్యర్థులు పి.సి.(కమ్యునికేషన్స్) పోస్టుకు క్వాలిఫై అయ్యారు. ఈ పోస్టుకు మెరిట్ లిస్టు వెబ్ సైటు recruitment.appolice.gov.in లో ఉంచాము. అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

3. పి.సి. (కమ్యునికేషన్స్) పోస్టుకు మెరిట్ లిస్టు అభ్యర్థి 29.02.2017వ తేదీన జరిగిన పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా రూపొందించడం జరిగింది. ఈ మెరిట్ లిస్టులో సాధించిన మార్కులు, రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టిన తేదీ, లింగము, కులం, నాన్ క్రీమీ లేయర్, మాజీ సైనికులు, ఎన్‌సీసీ, హోంగార్డులు, రాష్ట్రంలో స్థానికులు వగైరా వివరాలు కూడా ఉన్నాయి. అభ్యర్థులు పిఎంటీ/పియిటీ టెస్టుల సందర్భంగా అందజేసిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు నమోదు చేయడం జరిగింది. రిజర్వేషన్ కోరుతున్న అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని సంబంధిత సర్టిఫికేట్లు దాఖలు చేయడం అభ్యర్థుల బాధ్యత. బిసి అభ్యర్థులైతే నాన్ క్రీమీ లేయర్ సర్టిఫికేటు కూడా దాఖలు చేయాలి.

4. అభ్యర్థి పిఎంటీ/పియిటి టెస్టుల సందర్భంగా దాఖలు చేసిన సర్టిఫికేట్లకు ఇక్కడి వివరాలకు మధ్య తేడా ఉన్నట్లయితే అభ్యర్థి వెంటనే తాను పిఎంటీ/పియిటీ టెస్టులకు హాజరైన జిల్లా పోలీసు కార్యాలయానికి 2 రోజులలోగా వెళ్ళి తెలియజేయాలి. పి.ఎం.టీ/పి.యి.టి. టెస్టుల సమయంలో సర్టిఫికేట్లు దాఖలు చేయనట్లయితే, ఏదన్నా సర్టిఫికేటు తర్వాత దాఖలు చేయడానికి చీఫ్ సూపరింటెండెంట్ నుంచి అనుమతి తీసుకోవడం జరగనట్లయితే ఇక ఈ దశలో సర్టిఫికేట్లను స్వీకరించడం జరగదు. అభ్యర్థుల నుంచి ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలను బోర్డు స్వీకరించదు.

5. మెరిట్ లిస్టు ఆధారంగా, వివిధ కేటగిరీలకు ఉన్న రిజర్వేషన్ల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. అలాగే జి.ఓ.ఎం.ఎస్ నెం. 315 హోం (పోలీస్ సి) విభాగం, తేదీ 13.10.1999 ఏ.పి.పోలీస్ (యస్‌సిటీ) రూల్స్ లోని మహిళలు, పోలీసు సిబ్బంది పిల్లలు, ఎన్‌సీసీ, హోంగార్డుల రిజర్వేషన్ల నియమాల ప్రకారం ఎంపిక జరుగుతుంది. సెలెక్షన్ లిస్టు ప్రకటించిన తర్వాత (20.02.2017 సోమవారం జరగవచ్చును) ఎంపికైన అభ్యర్థులను మెడికల్ టెస్టుకు పిలవడం జరుగుతుంది. యాంటిసిడెంట్ వెరిఫికేషన్ జరుగుతుంది. ఎంపికైన అభ్యర్థుల శిక్షణ 20.03.2017 నుంచి ప్రారంభం కావచ్చును.

.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్